తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

సోమవారం

01 ఎప్రిల్ 2024

పేజీలు : 08




## క్రేజీవాల్ ను విడుదల చేయాలి

### జిల్లా ప్రధానకార్యదర్శి డిమాండ్

నల్గొండ, మార్చి 31(జనంసాక్షి)



దేశ రాజధాని డల్లీలో ని రామ్ లీలా మైదానములో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీ కన్వీనర్ కేజ్రీవల్ ని అక్రమంగా అరెస్ట్ చెయ్యడన్ని కండిస్తూ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు సభప్రాంగానికి వచ్చి సంగిభావం తెలియజేశారు. ఈ సభకు నల్లగొండ జిల్లా అప్ కార్యకర్తలు మరియు జిల్లా ప్రధానకార్యదర్శి యారా శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతు దేశం లో త్వరలో జరగబోయి పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి గెలవాలంటే అరవింద్ కేజ్రీవల్ ని ఎన్నికల ప్రచారం లో పాల్గొనకుండా చెయ్యకపోతే ఎన్డిఏ కూటమి వాడిపోవడం మోడీ మళ్ళీ ప్రధానమంత్రి కాకపోవడం కాయంగా కనబడుతుంది, కనుక లిక్కర్ స్కామ్ అనే పేరుతొ అవినీతిని అరవింద్ కేజ్రీవల్ కి అంటగట్టి లక్షలకోట్లు దోచుకున్న దోపిడీ దొంగలను గాలికి వదిలి వందకోట్ల అవినీతి లిక్కర్ స్కామ్ అని మందర్ మాటలు చెబుతూ ఈడీ,మోడీ నాటకాలు ఆడుతున్నారు. అదేవిదంగా లక్షల కోట్లు దోచుకున్న వాళ్ళను అరెస్ట్ చేసి అప్ పార్టీ జాతీయ నాయకత్వాన్ని విడుదల చేయాలని సభవేదిక నుండి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## కొండెక్కిన నిమ్మ ధరలు

**అరడజను రూ.40**

**నెల రోజుల్లో 350 శాతం అధికం**

**తగ్గిన ఉత్పత్తి, పెరిగిన డిమాండ్**



నల్లగొండ బ్యూరో, మార్చ్ 31,(జనం సాక్షి)

వేసవి ఎండలు రోజు రోజుకూ మండిపోతుండటంతో తాపాన్ని తగ్గించుకునేందుకు జనం వివిధ రకాల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో మార్కెట్లో నిమ్మకాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. గతంలో రూ.20కి లభ్యమైన అరడజను పెద్దసైజు నిమ్మకాయలు.. ఇప్పుడు రూ.40 వరకు పలుకుతున్నాయి. విడిగా అయితే ఒక్కో నిమ్మకాయను రూ.10, చిన్న సైజుద్కెతే రూ.5 చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఈ ధరలను చూసి సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. నిమ్మకాయల ఉత్పత్తి తగ్గడం, డిమాండ్ పెరగడం ఇందుకు కారణం. నిమ్మసాగు అధికంగా జరిగే కర్ణాటకలో ఈ ఏడాది ఉత్పత్తి దాదాపు 40 శాతం తగ్గింది. దీంతో ఆ రాష్ట్రంలో హెూల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలు భారీగా పెరిగాయి. నెల రోజుల క్రితం హెూల్‌సేల్ మార్కెట్‌లో రూ.2 వేలు పలికిన 1,000 పెద్దసైజు నిమ్మకాయలకు ఇప్పుడు ఏకంగా రూ.7 వేలకుపైగా చెల్లించాల్సి వస్తున్నది. అంటే ఈ నెల రోజుల్లోనే నిమ్మకాయల ధరలు 350 శాతం పెరిగినట్టు స్పష్టమవుతున్నది. దేశంలో నిమ్మసాగు ఎక్కువగా ఏపీ, కర్ణాటక, తెలంగాణలో జరుగుతుంది. ఏటా ఏపీలో దాదాపు 7, కర్ణాటకలో 3, తెలంగాణలో 1.5 లక్షల టన్నుల దిగుబడి వచ్చేది. రైతుల నుంచి వీటిని కొనుగోలు చేసిన వ్యాపారులు స్థానికంగా అమ్మడంతోపాటు సూరత్, అహ్మదాబాద్, ఢల్లీ, కోల్‌కతా, చెన్నై మీదుగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. కానీ, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల నిమ్మ దిగుబడి భారీగా తగ్గినట్టు అధికారులు చెప్తున్నారు.

## రంగ రంగ వైభోగంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

### ధ్వజ స్తంభం ఏర్పాటు కు ముందుకు వచ్చిన దాత మొగిలి కిషన్



మర్రిగూడ, మార్చి 31, జనం సాక్షి: మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో కొలువైన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు రంగ రంగ వైభవంగా జరిగాయి, మూడు రోజులు పాటు జరిగే జాతర, శనివారం కళ్యాణోత్సవం నిర్వహించారు, ఆదివారం రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు, స్వామివారి వ్రతానికి అందమైన పూలమాలతో అలంకరించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,వెంకటేశ్వర స్వామి పద్మావతి అలివేలు మంగమ్మ దేవస్థానం తమ్మడపల్లి ఆలయంలో ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి సంవత్సరం ఆలయానికి తన కళ ద్వారా రంగులను అద్దుతూ అందంగా ముస్తాబు చేసిన ఆర్టిస్ట్ , శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ మొగిలి కిషన్ తండ్రి జంగయ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు చేయడానికి దాతగా ముందుకు రావడం జరిగింది, కాబట్టి వారు వీలైన మేరకు ఉగాది పండుగ తర్వాత ప్రారంభిస్తానని చెప్పారు కాబట్టి ఆలయ పూజారి గారిని సంప్రదించి మొదలు పెడతానని చెప్పడం సంతోషం వారు ఆలయ అభివృద్ధికి ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరం గ్రామ పెద్దలు అన్నారు, ఈ కార్యక్రమంలో తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ,పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు, తమ్మడపల్లి మాజీ సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ యాదవ్, ఆయిలీ లక్ష్మీనరసింహ, మాజీ ఉపసర్పంచ్ కొట్టం మల్లేష్, గ్రామస్తులు, మేకల జగన్ రెడ్డి, కొట్టం శివ యాదవ్, కొట్టంశ్రీనివాస్( ఓంకార్ యాదవ), మొగిలి పుల్లయ్య,కాసోజు వెంకటాచారి,ఈడగొని వెంకటయ్య, కొట్టం జలంధర్, కొట్టం జంగయ్య, చెల్లం పాండురంగారావు,గండికోట శ్రీరాములు, యంజాలయాదగిరి, చెల్లం వెంకటేష్, కొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ

నేరేడుచర్ల (జనంసాక్షి) : 



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో ఆదివారం ఏసుక్రీస్తు మరణం గెలిచిన మృత్యుంజయుని వేడుక మహెూత్సవాన్ని క్రైస్తవ సోదరీ,సోదరులు రాత్రి 11గంటల నుండి మూడు గంటల వరకు ఈస్టర్ పండగ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విచారణ గురువులు ఫాదర్ సాగర్, రాజ్ ఈస్టర్ గురించి మాట్లాడుతూ సకల మానవాళి పాపాల కొరకు కలవరి గిరిలో మరణించిన క్రీస్తు తను మరణించిన మూడో రోజు తిరిగి లేస్తానని చెప్పారని అన్నారు. చెప్పినట్లుగానే మరల సజీవుడుగా తిరిగివచ్చి అపోస్తులలకు కనిపించి పవిత్రాత్మ శక్తి ద్వారా సువార్తను ప్రకటించాలని సకలజనులు కోరారు. శాంతియుత మార్గంలో సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతమల సైదులు,పాశం లూకాస్ ,వేముల వినోద్ ,పోకబత్తిని శేఖర్,గండమల్ల పాపయ్య పసల భర్తలోం, కొమ్మారెడ్డి ప్రకాష్ రెడ్డి,కొదమగుండ్ల బాలస్వామి,పాశం పండు,కొదమగుండ్ల శ్రీను ,వేముల రవి,వేముల రాంబాబు,పోకబత్తిని బాలస్వామి, వేముల లూర్దు,తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ టెండర్లతో ఓనర్లకి డ్రైవర్ల కి తీవ్ర నష్టం

**కే ఓ సి నుంచి ఇల్లందు సిహెచ్ పి ని తక్షణమే రద్దు చేయాలి**

**ఓనర్ల అసోసియేషన్ కి డ్రైవర్ల యూనియన్ సంపూర్ణ మద్దతు**

టేకులపల్లి,మార్చి 31(జనం సాక్షి):



సింగరేణి సంస్థలో గ్లోబల్ టెండర్లలో బొగ్గు రవాణా చేస్తున్న లారీ ఓనర్లకి డ్రైవర్లకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని టిప్పర్ యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నరసింహారావు డ్రైవర్ యూనియన్ ప్రతినిధులు రాసుద్దీన్, పాయం వెంకన్నలు తెలిపారు. ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానంగా కేఓసి నుంచి ఇల్లెందుకు బొగ్గురవాణా టెండర్లు ఒకే కాంట్రాక్టర్ తగ్గించుకుంటూ వస్తున్నాడని,తక్షణమే తాజాగా శ్రీదేవి ట్రాన్స్పోర్ట్ దక్కించుకున్న టెండర్ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత టెండర్ కు టన్నుకు 161 రూపాయల ఉంటే తాజాగా దానికంటే టన్నుకు 18 రూపాయలు వరకు తగ్గించి టెండర్ వేయడం దారుణమన్నారు. సింగరేణి టెండర్ షెడ్యూల్లో 190 రూపాయలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న కేవలం తన లాభపేక్ష కోసం టెండర్ వేశారని, దీనివలన ప్రత్యక్షంగా,పరోక్షంగా పదివేల కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుంద న్నారు. ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అధిక రేటు సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా టెండరు విధానం రూపొందించారని తెలిపారు. తక్కువ రేటు టెండర్ల వలన యజమానులు గిట్టుబాటు కాక కార్మికులకు వేతనాలు పెంచలేకపోతున్నారని,దీనివలన డ్రైవర్లు క్లీనర్లు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని అన్నారు. లారీ యజమానులు తమ న్యాయమైన పోరాటం కొనసాగించాలని శాంతియుతంగా సాగించే పోరాటానికి తన మద్దతు ఇస్తానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారని వారన్నారు. గ్లోబల్ టెండర్ల పేరుతో కార్పోరేట్ కాంట్రాక్టర్ ల వ్యవహారం ప్రతిఘటిస్తా మని హెచ్చరించారు. సింగరేణి ఉన్నతాధికారులు కూడా తమ న్యాయమైన పోరాటాన్ని గమనించి లారీలకు గిట్టుబాటు వచ్చేలా టెండర్ విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు. యూనియన్ను సంప్రదించకుండా టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు లారీలు వస్తే తమ యూనియన్ల నుంచి డ్రైవర్లను పంపేది లేదని కార్మిక యూనియన్ నేతలు తెలిపారు. తమ సంపూర్ణ మద్దతు స్థానిక లారీ యూనియన్ యజమానులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడీ బండ్ల యూనియన్ సెక్రటరీ మౌలానా, టిప్పర్ లారీ యూనియన్ నాయకులు వెంకట్, చిట్టిబాబు, రామారావు, లక్కినేని శ్యామ్, సతీష్, వెంకటేశ్వర్లు, డ్రైవర్ల యూనియన్ నాయకులు మారుతి రావు, నరేష్, మదర్, శ్రీను, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా క్యామ మల్లేష్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు అరుణ ఉపేందర్ రెడ్డి

ఆత్మకూర్(ఎం) మార్చి 31 (జనంసాక్షి)



భవనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ని కలిసి సన్మానించిన ఆత్మకూరు మండల బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎంపీగా క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

# కాలుష్యం కక్కుతున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

## రాఘవేంద్ర, మల్లికార్జున రైస్ మిల్లుల ముందు కాలనీవాసులు ధర్నా

నేరేడుచర్ల ( జనంసాక్షి):
నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జాన్ పహాడ్ రోడ్డులో కాలుష్యం కక్కుతున్న రాఘవేంద్ర, శ్రీ మల్లికార్జున రైస్ మిల్లులను తక్షణమే మూసివేయాలని మిల్లుల పక్కన ఉన్న కాలనీవాసులు డిమాండ్ చేశారు. మిల్లుల నుండి వెలువడే దుమ్ము, ధూళి,పొగతో పాటు దుర్గంధపు వాసన ఇళ్లలోకి వస్తున్నందున భరించలేకుండా ఉన్నామని కాలనీవాసులు ఆదివారం రైస్ మిల్లుల ముందు ధర్నా చేశారు. రైస్ మిల్లుల నుండి వెలువడే కాలుష్యముతో రోగాలు వచ్చి ఆస్పత్రి పాలవుతున్నామన్నారు. గతంలో ఈ రైస్ మిల్లుల నుండి దమ్ము, ధూళి , దుర్గంధం వస్తుందని, మిల్లుల పై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగిస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శ్రీ మల్లికార్జున రైస్ మిల్లుజాన్ పహాడ్ రోడ్డుకు పక్కన ఉండటం వల్ల మిల్లు నుండి వచ్చే దుమ్ము, ధూళి రోడ్డుపై వెళ్లే వాహనదారుల కళ్ళల్లో పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. ధర్నా చేస్తున్న మహిళలపై మిల్లుల యాజమాన్యం



దౌర్జన్యం చేయటం దారుణమన్నారు. ధర్నా కార్యక్రమంలో ఆకారపు వెంకటేశ్వర్లు, చేవూరి మాలాద్రి, ప్రభాకర్ రెడ్డి,గడ్డం సతీష్ రెడ్డి,తాడొజూ శ్రీనివాసులు, ప్రభాకర్ రెడ్డి, రమణమ్మ, సరిత,నందిని,గడ్డం మమత,సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యుడు వాసపల్లయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆర్యవైశ్య మహాసభ చతుర్ధ కార్యవర్గ సమావేశం..

## - చారుగుల్ల శ్రీనివాస్ అధ్యక్షతన...

బూర్గంపహాడ్ మార్చి 31 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ చతుర్ధ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చారుగుల్ల శ్రీనివాస్ అధ్యక్షతన భద్రాచలం పట్టణంలో ఉన్న జీయర్ మఠంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్ష ఎన్నికలు ఏప్రిల్ 2024 లో నిర్వహిస్తామన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ద్వారా చేసిన విద్యా, వైద్య, వివాహ, ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు మరియు బీద ఆర్యవైశ్యులకు భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ కృష్ణమూర్తి సహకారంతో 50 వేల రూపాయలు వ్యక్తిగత రుణాలు తక్కువ వడ్డీతో మంజూరు చేయడం జరిగిందన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో వాటర్ బాటిల్స్ మరియు బిస్కెట్ ప్యాకెట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క మండలం, పట్టణం అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులకు మహాత్మా గాంధీ వర్ధంతి జయంతి, పొట్టి శ్రీరాములు వర్ధంతి, జయంతి, వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం, జయంతి ఉత్సవాలు జరిపించే విధంగా దిశా నిర్దేశం చేస్తూ, కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించే విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల్లో ముందున్నదని తెలియజేశారు. జిల్లాలో ఉన్న ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ నూతన మరియు మాజీ మండల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులకు సన్మానం, భద్రాచలం పట్టణంలో ఉన్న జీయర్ మఠం నందు కార్యక్రమం అదేవిధంగా జిల్లా మహాసభ, మహిళా విభాగ్ యువజన సంఘ సభ్యులకు శాలువాతో సన్మానం మరియు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ప్రతిమ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోశాధికారి పల్లెర్ల చంద్రశేఖర్, చింతల వినోద్ కుమార్, యశోద రామచంద్రరావు, ప్రథమ ఉపాధ్యక్షులు చారుగుల్ల వెంకటనాగభూషణం, వందనపు సత్యనారాయణ, మహంకాళి గోపాలకృష్ణ, గుడుమాసు సత్యనారాయణ, సంక కృష్ణార్జున్ రావు, చారుగుల్ల రమేష్, ఉడత నగేష్ కుమార్, సముద్రాల అనిల్ కుమార్, పెనుగొండ సంతోష్, రేపాక రామారావు, ఉప్పుటూరి రాధాకృష్ణ, కోటగిరి సత్యనారాయణ, మేడిచర్ల సత్యప్రసాద్ , చవ్వా జై శంకర్, రేపాక శ్రీహరి, జిల్లా యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు సూరే వెంకట చెంచు సుబ్బారావు, సంకా కృపాకర్, నాళ్ళ సాయిబాబు, మహిళా విభాగ అధ్యక్ష,, కార్యదర్శి, కోశాధికారులు పెండ్యాల రోజా లక్ష్మి, మిర్యాల నాగశ్రీలత, చారుగుళ్ళ పుష్పవతి, పలువురు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశంగోపాల్ రెడ్డిని పరామర్శించిన పలువురు ప్రముఖులు

కొండమల్లేపల్లి మార్చి 31 జనం సాక్షి :
గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పాశం గోపాల్ రెడ్డి కాలు శస్త్ర చికిత్స చేసుకొని విరామం తీసుకుంటున్నారన్న విషయం తెలుసుకున్న గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన శాఖాజీపురం గ్రామ నాయకులు పోలబోని కృష్ణయ్య, పేర్ల జైపాల్ రెడ్డి, బోడ సురేష్, సిరమోని వెంకటయ్య, అమరవాది సైదులు ఆదివారం హైదరాబాద్ లోని తమ స్వగృహంలో పాశం గోపాల్ రెడ్డి కలిసి పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ పాశం గోపాల్ రెడ్డి గుర్రంపోడు మండల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు బిఆర్ఎస్ పార్టీ కోసం విధేయతతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీని ముందుండి



నడిపారని ఎంతో కీలకమైన పార్లమెంట్ ఎన్నికల సమయంలో పాశం గోపాల్ రెడ్డి శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికే పరిమితం కావడం బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పాశం గోపాల్ రెడ్డి త్వరగా కోలుకొని మళ్లీ ప్రజాక్షేత్రంలో ప్రజలకు వారి విలువైన సేవలను అందించాలని వారు ఆకాంక్షించారు

# పేదలకు లయన్స్ క్లబ్ గొడుగుల పంపిణీ

నేరేడుచర్ల (జనంసాక్షి) న్యూస్ :
నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జాన్ పహాడ్ రోడ్డు నందు ఎండలో కుట్టు మిషన్ తో బట్టలు కుట్టుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలైన ఎస్కే మహే బల్లి, రాపోలు శంకర్ ను లయన్స్ క్లబ్ సభ్యులు గుర్తించి వారికి గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వీధులలో ఎండలో కుట్టు మిషన్ తో బట్టలు కుడుతున్న పేదలకు, చిరు వ్యాపారాలు చేసుకుంటున్న పేదలకు సేవవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి డిస్టిక్ చైర్పర్సన్ బట్టుమధు, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, పూర్వ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్, కందిబండ శ్రీనివాస్ రావు, క్లబ్ సభ్యులు కనకయ్య, జగిని సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీఎస్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పగిడిమర్రి బాబురావు

కోదాడ టౌన్ మార్చి 31 ( జనంసాక్షి )
బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ మంతపురి బాలయ్య ఆదేశాలు మేరకు బీఎస్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పగిడిమర్రి బాబురావుని నియమిస్తున్నట్టు నల్లగొండ పార్లమెంటు సమావేశంలో మంద ప్రభాకర్ తెలియజేశారు,నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులకు సూర్యాపేట జిల్లా కమిటీ నుండి అభినందనలు తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకులకు నియోజకవర్గ నాయకులకు కిందిస్థాయి కార్యకర్తలకు పగిడిమర్రి బాబురావు ప్రత్యేక జై భీమ్ లు తెలియజేశారు.



# అలుపు ఎరగని కెరటం కామ్రేడ్ యాదన్న..

## నిస్వార్థ నాయకుడు యాదన్నకి విప్లవ జోహార్లు...

## యాదన్న మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటు..

మార్చి 31 ఇల్లందు (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు సీనియర్ నాయకుడు కామ్రేడ్ గండి యాదగిరి నిన్న రాత్రి పూట అనారోగ్యానికి గురై మరణించారు. కొంత కాలంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. యాదన్న దృఢమైన నాయకుడు. మానిక్యారం గ్రామ వాసి అతనికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు. ఆ గ్రామములో, ఇల్లందు గ్రామీణ ప్రాంతంలో ఉద్యమానికి కీలక నాయకుడి పాత్ర నిర్వహించారు. రైతుల కోసం పోరాడి పోడు భూములకు పట్టాలు ఇప్పించడంలో పట్టు వదలనీ విక్రమార్కుడిలా రైతుల పక్షాన నిలబడ్డాడు. పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పార్టీ చేసిన పోరాటాలలో ఎంతో ధైర్యంగా నిలబడి నాయకత్వం వహించాడు. ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొన్నాడు. పదుల సంఖ్యలో కేసులు ఎదుర్కొన్నాడు. జైలులో సైతం ఎంతో దృఢంగా నిలబడ్డాడు.



తాను పూర్తి కాలపు కార్యకర్తగా , ఇల్లందు, కారేపల్లి, కామేపల్లి ప్రాంతంలో పనిచేశాడు. నిస్వార్థ త్యాగజీవి కామ్రేడ్ యాధన్న. ఆయనకు ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణా రాష్ట్ర కమిటీ కూడా విప్లవ జోహార్లు తెలుపుతూ తన కుటుంబానికి , సానుభూతి తెలియజేశారు.

# అవినీతి పాలనతో పరిపాలించిన కేసీఆర్ ప్రజలకు రైతాంగానికి క్షమాపణ చెప్పాలి

## ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.... తప్పట్ల శంకర్

తుంగతుర్తి మార్చి 31 (జనం సాక్షి)



తెలంగాణ ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల అవినీతి పాలనతో పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి ప్రజలకు రైతాంగానికి క్షమాపణ చెప్పాలని ఎస్సీ సెల్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తప్పేట్ల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పడిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును కొల్లగొట్టి ఎస్సారెస్పీ కాల్వ ఆయకట్టు ప్రజలను నిల్వున ముంచిన నువ్వు ఏ మొఖం పెట్టుకొని తుంగతుర్తి కి వచ్చావని అన్నారు. గతంలో రుద్రమ చెరువుతోపాటు వెంపటి గ్రామాలను పెద్దచెరువును రిజర్వాయర్ చేస్తానని మాయ మాటలు చెప్పిన నువ్వు చూడవలసింది ఎండిన పొలాలను కాదని గత (మాజీ)ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మూసి బిక్కేరు వాగులలో వేసిన రోడ్లనని ఎద్దేవ చేశారు. ఈ ప్రాంత గత ఎమ్మెల్యే చేసిన ఇసుక దందాతో వాగుల్లో నీరు లేక కరువుతో అల్లాడుతున్నారని, దళిత బంధు పేరుతో ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిన పాపం మీదేనని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదని మీరు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మే యోచనలోలేరని అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న (బి యన్), అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనూఖ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరుశురామ్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర్లకున్న ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా మార్చి నిధులు కేటాయించాలి..

## -రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ..

జనం సాక్షి / న్యూస్ మార్చి 31 తుర్కపల్లి:



కుమ్మర్లకు గతంలో ఏర్పాటు చేసిన ఫెడరేషనను ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ గా మార్చి పాలక వర్గానికి నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కుమ్మరి సంఘం నూతన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పావణి, జిల్లా అధ్యక్షుడు తాడూరి ఆంజనేయులుతో కలిసి పాల్గొని మాట్లాడారు. కుమ్మర్లు గ్రామీణ స్థాయిలో రాజకీయంగా ఎదిగి నియోజక వర్గంలో కులానికి మంచి గుర్తింపు తీసుకువావాలన్నారు. 50 ఏళ్లు నిండిన కుమ్మరకు ప్రభుత్వం పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాదు, ప్రతి నియోజక వర్గంలో 2 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, ప్రతి వృత్తిదారునికి విద్యుత్ యాంత్రాలు, యంత్రాలకు సరిపడ ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. అనంతరం తుర్కపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా జీవిలీకపల్లి శ్రీనివాస్, గౌరవ సలహదారుడిగా దేవరుప్పల బాలయ్య మండల అధ్యక్షునిగా దేవరుప్పల అయిలయ్య,ఉపాధ్యాకులు ఇంద్రపాల సత్యనారాయణ,అల్లదుర్గం కరుణాకర్, రేణుకుంట భాస్కర్, ప్రధాన కార్యదర్శి గా నాగాయపల్లి శివరాములు, సహాయ కార్యదర్శి బేతాల బిక్షపతి, కోశాదికారిగా జాగల్లపురం సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా కొలనుపాక కొండల్, మీడియా కోఆర్డినేటర్ జీవిలీకపల్లి మహేష్ తో పాటు మండల యూత్ అధ్యక్షులుగా తీగుళ్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జీవిలీకపల్లి రాజులను నియమించారు. నియోజక వర్గం కన్వీనర్ జీవిలీకపల్లి అంజనేయులు, కో కన్వీనర్గా దేవరుప్పల మల్లేశ్,మండల కార్యవర్గ సభ్యులను నియమించారు కుమ్మర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# ప్రతి బూత్ కమిటీ సభ్యుడు గెలుపుకు కృషి చేయాలి

## పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్

చండూర్, మార్చ్ 31,(జనం సాక్షి)



బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా, కలిసికట్టుగా పనిచేయాలని భాజపా పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అన్నారు.

చండూరు పట్టణంలోనీ, 205,206 ,207 ,209, 212, 214,215 ,బూత్ కమిటీల అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల పనిచేసి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు కృషి చేయాలన్నారు. పట్టణ లోమెజార్టీ వరకు, ప్రతి కార్యకర్త శాయశక్తిలా కష్టపడాలని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. 205, బూత్ కమిటీ అధ్యక్షుడిగా పల్లె గోని చంద్రమౌళి , 206 బూత్ కమిటీ అధ్యక్షుడిగా దుస్స గణేష్ ,207 బూత్ కమిటీ అధ్యక్షుడిగా ధోటి శివకుమార్ ,209 బూత్ కమిటీ అధ్యక్షుడిగా కల్లెట్ల పెద్ద పాండు ,212 బూత్ కమిటీ అధ్యక్షుడిగా చెరుపల్లి కృష్ణ,214 బూత్ కమిటీ అధ్యక్షుడిగా తరికంటి రాజు,215 బూత్ కమిటీ అధ్యక్షుడిగా సంపత్ భూపతి రెడ్డి , లను నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి వీరేశం , రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్ , తడకమల్ల శ్రీధర్ , కటికం నరేష్ , తదితరులు పాల్గొన్నారు.



# తోటకూరి అంజమ్మ కు గౌరవ డాక్టరేట్

ఖమ్మంరూరల్ ,మార్చి 31(జనం సాక్షి)

మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జిల్లా అధ్యక్షురాలు తోటకూరి అంజమ్మ కు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆదివారంతమిళనాడు రాష్టం ఉసూరు క్లారిస్టా 5 స్టార్ హొటల్ లో ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ వారి ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రదానం చేశారు.పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను తోటకూరి అంజమ్మకు ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు .ఈ సందర్భంగా డాక్టర్ అంజమ్మ మాట్లాడుతూ నాకు ఈ గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు గర్వపడుతున్నానని తన బాధ్యతగా మరెన్నో సామాజిక సేవ కార్యక్రమంలో పాల్గొంటానని అని అన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె .హరిదాస్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఏవి నాగేశ్వరరావు. డాక్టర్ ఎం రాజగోపాల్ డాక్టర్ శివప్ప తదితరులు పాల్గొని గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేశారు

# పేరువంచ నుంచి భద్రాచలం వరకు

## రామభక్తుల పాదయాత్ర





కల్లూరు మార్చి 31(జనం సాక్షి)

కల్లూరు మండలంలోని పేరువంచ గ్రామం నుండి సుమారు వందమంది రామభక్తులు భద్రాచలంలో కొలువై ఉన్న సీతారామచంద్రస్వామి దేవతామూర్తులను దర్శించుకునేందుకు ఆదివారం కాలినడకన బయలుదేరారు. పాదయాత్రతో భద్రాచలం వెళుతున్న రామ భక్తులకు మార్గమధ్యలో పేరు వంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు జోనబోయిన గోపాలరావు

ఆర్థిక సహాయంతో అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు వితరణగా అందించారు. దీంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో రామభక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లను అందజేశారు . రామభక్తులు చేపట్టిన పాదయాత్రకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలియజేసి కొంత దూరం రామ భక్తులతో కలిసి నడిచారు. పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, గాదె కిరణ్,పగడాల నరేష్, ఆవుల తిరుపతిరావు, బడుగు వెంకటేశ్వరరావు,మురళి నాయకులు శ్రీకాంత్, కృష్ణారెడ్డి, సుబ్బారావు, శ్రీనివాసరావు, ఉపేందర్ రామభక్తులు పాల్గొన్నారు

# విజేత ఫౌండేషన్ అధ్వర్యంలో..

## నిరుపేద ముస్లింలకు రంజాన్ కీట్స్ పంపిణీ..

ఖమ్మంటౌన్,మార్చి31(జనంసాక్షి)

పవిత్ర రంజాన్ మాసం ఎంతో పుణ్యాల మాసమని విజేత ఫౌండేషన్ అధినేత్రి, ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత అన్నారు...పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో అర్హులైన 65 మంది నిరుపేద ముస్లింలకు విజేత ఫౌండేషన్ అధినేత్రి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత ఆధ్వర్యంలో రంజాన్ కీట్స్ పంపిణీ చేశారు.. ఈసందర్భంగా వేల్పుల విజేత మాట్లాడుతూ... రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా రూపంలో దానధర్మాలు చేసే ప్రత్యేక మాసమని... అందుకే ఈ రంజాన్ మాసాన్ని ఈద్-ఉల్-ఫితర్ అంటారని ఆమె అన్నారు.. నిరుపేద ముస్లింలకు రంజాన్ పర్వదినోత్సవం రోజున సేమియా, మరియు భోజన సదుపాయాలకు సంబంధించిన





నిత్యావసరాల వస్తువులతో పాటు బియ్యం, సేమియా, డ్రై ఫ్రూట్స్. పంచదార, ఆనియన్స్ డాల్డా, రిఫైండ్ ఆయిల్, వెయ్యి రూపాయల విలువ గల ఒక్కో కిట్ పండుగ సామాగ్రిని 65 మంది నిరుపేద ముస్లిం మహిళలకు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నారని ఆమె అన్నారు ఇకనుంచి ప్రతి రంజాన్ పర్వ దినోత్సవం రోజున నిరుపేద ముస్లింలకు తనవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు ఈపండుగ రూపంలో అందిస్తానని ఆమె అన్నారు.. ఈ కార్యక్రమ%శీ%లో తనను భాగస్వామ్యం చేసిన జర్నలిస్ట్ జానీపాషాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.. అనంతరం కిట్స్ అందుకున్న నిరుపేద ముస్లిం మహిళలు వేల్పుల విజేతకు ధన్యవాదాలు తెలిపారు.